
# రాశిఫలం

9-12-2012 నుండి 15-12-2012

## మేషం అశ్వని, భరణి, కృత్తిక 1వ పాదం



(చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ)

అవివాహితులకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. తండ్రి నుండి ఆర్థిక సహాయం లభిస్తుంది. ఆధ్యాత్మిక ప్రసంగాలలో పాల్గొంటారు. పండితులను సత్కరిస్తారు. మీ సంతానంలో ఒకరికి విదేశీ అవకాశం వస్తుంది. అవివాహితులకు వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.

## వృషభం కృత్తిక 2,3,4 పా. రోహిణి 4వ పా. మృగశిర 1,2 పా



(ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వూ, వే, వో)

ఈ రాశివారు ఈ నెల దుర్గామాతను పూజించడం వలన శుభ ఫలితాలు పొందుతారు. వివాదాలకు, పెద్ద వ్యక్తులకు దూరంగా ఉండండి. మాతృవర్గం వారితో విభేదాలు వస్తాయి. వృత్తి వ్యాపారాల్లో శ్రమ పెరిగినప్పటికీ తగిన ఫలితం పొందుతారు. విద్యార్థులు ఆశించిన విజయాన్ని పొందుతారు.

## మిథునం మృగశిర 3,4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.



(కా, కీ, కూ, ఖాం, జా, చా, కే, కో, హా)

వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యపరమైన ఖర్చులు పెరుగుతాయి. ఆత్మరక్షణకు ఉపయోగపడే విద్యలు నేర్చుకుంటారు. ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటారు. స్పెక్యులేషన్ వ్యాపారస్తుల అంచనాలు నిజమవుతాయి. కోర్టు సమస్యలు పరిష్కారమవుతాయి. ఆత్మరక్షణకు ఉపయోగపడే విద్య నేర్చుకుంటారు.

## కర్కాటకం పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష



(హీ, హూ, హే, హో, డా, డీ, డూ, డే, డో)

ఆరోగ్యం బాగుపడుతుంది. శత్రువులు రాజీకి వస్తారు. ప్రభుత్వ ఆఫీసులలో జరగాల్సిన పనులు అధికారుల సహకారంతో పూర్తి చేసుకుంటారు. పురాణ శ్రవణం. ప్రభుత్వ ఉద్యోగులకు కీలకమైన బాధ్యతలు అప్పజెపుతారు. మీ కుటుంబంలో ఒకరికి మంచి ఉద్యోగం రావడంతో మీపై ఆర్థిక భారం తగ్గుతుంది.

## సింహం మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.



(మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే)

రాజకీయ నాయకులు ప్రజాసేవా, సంఘసేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఇతరుల జోక్యం ఉంటుంది. పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు. దైవభక్తి పెరుగుతుంది. విదేశీ ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉపాధ్యాయులకు గుర్తింపు వస్తుంది. ఋణాలు వసూలు అవుతాయి.

## కన్య ఉత్తర 2,3,4 పా. హస్త చిత్త 1,2 పా.



(టో, పా, పీ, పూ, షా, ణా, ఠా, పే, పో)

ఋణదాతల నుండి ఒత్తిడి ఉంటుంది. పోటీల్లో అపజయం, ప్రత్యర్థులకు భంగం వాటిల్లుతుంది. ఉద్యోగస్తులకు రావాల్సిన ప్రమోషన్లు ఆగిపోతాయి. ముఖ్యమైన విషయాల్లో అనుభవజ్ఞుల సలహాలు తీసుకోవడం మంచిది. గృహంలో దొంగతనం జరుగుతుంది. సేవకుల వలన ఇబ్బందులు కలుగుతాయి.

## తుల (చిత్త 3,4 పా. స్వాతి, విశాఖ 1,2,3 పా.)



(రా, రీ, రూ, రే, రో, తా, తీ, తూ, తే)

సమాజంలో పేరుప్రతిష్టలకు భంగం వాటిల్లుతుంది. పరుషపదజాలంతో ఇతరులను నిందిస్తారు. క్రీడాకారులు పోటీల్లో విజయం సాధిస్తారు. సాంకేతిక విద్యారంగంలో ఉన్నవారికి నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వివాహం కానివారికి వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి.


## వృశ్చికం (విశాఖ 4 పా. అనురాధ, జ్యేష్ఠ)



(తో, నా, నీ, నూ, నే, నో, యా, యీ, యూ)

దూరప్రాంతాలకు ప్రయాణం చేస్తారు. విందువినోదాల పేరుతో ఎక్కువ ధనం ఖర్చు చేయాల్సివస్తుంది. బంధుమిత్రుల నుండి అన్నివిధాలా ప్రోత్సాహం, సహకారం లభిస్తుంది. కోర్టు సమస్యలు పరిష్కారం అవుతాయి. నూతన స్త్రీతో పరిచయం కలుగుతుంది. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది.

## ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)



(యే, యో, బా, బీ, భూ, ధా, భా, ఢా, బే)

గుప్తవ్యాధులు బయటపడతాయి. కోర్టువ్యవహారాలు రాజీపడతాయి. స్వయంకృషితో కొత్త పనులు ప్రారంభిస్తారు. రాజకీయ నాయకులకు నూతన పదవి లభిస్తుంది. మేధావులకు ప్రభుత్వ గుర్తింపు లభిస్తుంది. ఆరోగ్య విషయాల్లో శ్రద్ధ అవసరం. పెద్దమొత్తంలో ఋణం లభిస్తుంది. సంతానం అభివృద్ధి గురించి శ్రద్ధ తీసుకుంటారు.

## మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పా. శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)



(బో, జా, జీ, జూ, జో, ఖా, గా, గీ)

బంధువులకు అనారోగ్యం, మిత్రులతో విరోధం. ధన నష్టం, శరీరానికి దెబ్బలు తగులును. రక్తసంబంధ వ్యాధులచే బాధపడతారు. దుష్టపీడ. వృత్తిలో విఘ్నాలు, పాపకృత్యాలపై ఆసక్తి. కుటుంబ సభ్యులు దూరం అవుతారు. విద్యార్థులు చదువులో వెనకబడతారు. చెల్లించాల్సిన పన్నులు చెల్లిస్తారు.

## కుంభం (ధనిష్ఠ 3,4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.)



(గూ, గే, గో, సా, సీ, సూ, సే, సో, దా)

అనవసరంగా ఎక్కువ శ్రమ పడవలసి వస్తుంది. తొందరపడి నిర్ణయాలు తీసుకోకుండా నిదానంగా వ్యవహరించండి. స్త్రీల కోసం ఎక్కువ ధనం ఖర్చు చేయాల్సివస్తుంది. విలువైన వస్త్రాలు, బంగారు ఆభరణాలు కొంటారు. దూర ప్రాంత ప్రయాణాలకు అవకాశం ఉన్నది. తండ్రికి అనారోగ్యం.

## మీనం (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)



(దీ, దూ, శ్యాం, ఝా, థా, దే, దో, చా, చీ)

సకాలంలో రావలసిన ధనం చేతికి అందుట వలన మీ అవసరాలు తీరుతాయి. వివాహాది శుభకార్యక్రమాలు నిశ్చయం అవుతాయి. బంధుమిత్రులతో కలిసి విందువినోదాల్లో పాల్గొంటారు. పితృవిరోధం, తండ్రికి అనారోగ్యం. నూతన వస్త్రాలు బంధువులకు కానుకగా ఇస్తారు. బాధ్యతలు పెరుగుతాయి.

# జాతకం

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు, ఫోన్: 8143383814.

వివాహం జరిగే సమయం తెలుసుకోవడం ఎలా?

- లక్ష్మీనరసింహారావు, పాలకొల్లు

జాతకచక్రం పరిశీలించేటప్పుడు జాతకంలో పెళ్ళి తొందరగా జరుగుతుందా లేదా, ఆలస్యంగా జరుగుతుందా అనే విషయం గమనించాలి. ప్రస్తుతం 22 సంవత్సరాల్లోపు జరిగే వివాహాలను తొందరగా జరిగే వివాహాలుగా అనుకోవచ్చు.

1. లగ్నం మరియు సప్తమ భావమందు శుభగ్రహాలు ఉండి సప్తమాధిపతి పాపగ్రహాలతో కలవకుండా శుభగ్రహాల దృష్టి పొందిననూ...

## కళ్యాణ ఘడియ ఎప్పుడు?

2. ద్వితీయ, అష్టమ స్థానాల యందు శుభగ్రహాలు ఉన్నప్పుడు...
3. శుక్రుడు బలంగా ఉన్నప్పుడు అనగా మీనరాశిలో గాని, తుల, వృషభ రాశులలో రవికి $15^0$ లకుపైగా దూరంగా ఉన్నప్పుడు...
4. శుక్రునిపైన, చంద్రుని పైన శని దృష్టి పడకుండా ఉన్నప్పుడు...
5. శుభగ్రహాలు వక్రగతి పొందకుండా ఉన్నప్పుడు...
6. జలతత్వ రాశులలో శుభగ్రహాలు ఉన్నప్పుడు వివాహం తొందరగా జరుగుతుంది.

ఆలస్య వివాహాలు అనగా 28 సంవత్సరాలు, ఆ పై వయస్సులో జరిగేవి.

1. లగ్నం, సప్తమస్థానంలో పాపగ్రహాలు అనగా శని, రాహు, కేతువు, రవి, కుజ గ్రహాలు ఉన్నప్పుడు...
2. సప్తమ స్థానంలో రెండు గానీ అంతకన్నా ఎక్కువ పాపగ్రహాలు ఉన్నప్పుడు...
3. ద్వితీయ అష్టమ భావములలో పాపగ్రహాలు గానీ, వక్ర గ్రహాలు గానీ ఉన్నప్పుడు...
4. శుక్రుడు రాహుతో గానీ లేదా శనితో గానీ కలసి ఉన్నప్పుడు...
5. శుక్రుడు రవికి $43^0 20^1$ల కన్నా ఎక్కువ దూరంలో ఉన్నప్పుడు...
6. జాతకంలో ఎక్కువ గ్రహాలు నీచమందు గానీ, వక్రించి గానీ ఉన్నప్పుడు...
7. సప్తమభావంపై మరియు సప్తమాధిపై పాపగ్రహాల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పుడు ఆలస్య వివాహం జరుగును...

ఈ విధంగా జాతకంలో శీఘ్ర వివాహమా? ఆలస్య వివాహమా అని నిర్ణయించిన తరువాత జరుగుతున్న దశ అంతర్దశలను బట్టి గోచారంలో గురువు, శుక్ర గ్రహాలను బట్టి వివాహ కాలం నిర్ణయించాలి.

వివాహకాలం నిర్ణయించుటకు జాతకుడికి 21 సంవత్సరాలు దాటిన తరువాత వచ్చు దశ, అంతర్దశలను పరిశీలించాలి. సప్తమాది యొక్క లేదా సప్తమ భావమును చూస్తున్న లేదా సప్తమాధిపతి వీక్షణలు పొందుతున్న గ్రహాల యొక్క దశ, అంతర్దశల యందు వివాహం జరుగుతుంది. అలాగే నవాంశలగ్నాధిపతి యొక్క లేదా సప్తమాధిపతి నవాంశయందున్న రాశినాథుని యొక్క దశ అంతర్దశలందు వివాహం జరుగుతుంది. ఈ విధంగా వివాహం జరుగు కాలం నిర్ణయించిన తరువాత గురుగ్రహం యొక్క గోచార గమనాన్ని బట్టి వివాహం జరుగు సంవత్సరం నిర్ణయించాలి. అబ్బాయిల జాతకంలో శుక్రుడు, అమ్మాయిల జాతకమందు కుజుడు ఉన్న రాశులపై గోచార గురువు యొక్క దృష్టి లేదా కలయిక వచ్చిన సంవత్సరంలో వివాహం జరుగుతుంది.

ఉత్తరాయణ కాలంలో జన్మించిన వారికి నవంశలో గురువు ఉన్న రాశి లోనికి గాని, గురువుకు 5, 9 స్థానముల లోనికి గాని రవి గోచారరీత్యా వచ్చిన నెలలో వివాహం జరుగుతుంది. దక్షిణాయణమందు జన్మించిన వారికి నవాంశలో శుక్రుడు ఉన్న రాశిలోకి గాని, శుక్రుడికి



5, 9 స్థానాల్లోకి గాని రవి గోచారరీత్యా వచ్చిన నెలలో వివాహం జరుగుతుంది. ఈ విధంగా గురువు సంచారాన్ని బట్టి వివాహం జరుగు సంవత్సరం, రవి సంచారాన్ని బట్టి వివాహం జరుగు నెల నిర్ణయించాలి. తదుపరి చంద్రుని గమనాన్ని అనుసరించి వివాహం జరిగే రోజు నిర్ణయించాలి.

జాతకచక్రం పరిశీలించునప్పుడు ఆలస్య వివాహానికి కారణం తెలుసుకొని తత్ సంబంధమైన గ్రహానికి సంబంధించిన పరిహారాలు చేసినచో దోషాలు తొలగి శీఘ్ర వివాహం జరుగుతుంది. సప్తమ స్థానంపై రాహు, కేతువుల ప్రభావం ఉన్నప్పుడు ఎన్ని వివాహ సంబంధాలు చూసిననూ వివాహం జరుగదు. కొన్ని సందర్భాల్లో నిశ్చితార్థం జరిగిన తరువాత వివాహం ముందు రోజు కూడా ఏవో కారణాల వలన వాయిదా పడుతుంటాయి. ఇటువంటి వారు కనకదుర్గ అమ్మ వారికి 8 శుక్రవారాలు కుంకుమ అర్చన జరిపించుకున్నచో దోషములు తొలగిపోతాయి. వివాహం తొందరగా కావాలని కోరుకునేవారు 8 మంగళవారాలు హనుమాన్ ఆలయంలో స్వామివారికి 108 తమలపాకులతో అర్చన జరిపించినచో వివాహం కుదురుతుంది. శని గ్రహ దోషం వలన వివాహం ఆలస్యం అవుతుంటే తమలపాకులో తేనె పోసి నల్ల చీమలకు ఆహారంగా ఉంచిన దోషం తొలగుతుంది. వివాహం ఏదో ఒక కారణం వలన ఆలస్యం అవుతుంటే ఈ క్రింది మంత్రాన్ని ప్రతీ రోజూ 108 సార్లు పారాయణం చేయాలి.

దేవింద్రాణి నమస్తుభ్యం దేవేంద్ర ప్రియభాషిణి
సర్వ సౌభాగ్య కార్యేషు సర్వసౌభాగ్య దాయినీ ■

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ........................
పుట్టిన ఊరు (మండలం) : ..............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024 sunday@suryaa.com